REG No M 2185 REG No N 45

The First Telugu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కన్

1•3164

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర పుష్య శు॥ ౧౧ బుధవారము 31-12-30 { సంచిక ౬౩

భారతవర్షము సంస్థానములు

సమాహార భారతమున సంస్థాన ప్రజల హక్కులు.

దివాన్ బహదూర్ మోచెర్ల రామచంద్రరావుగారు సమాహార భారతవర్షమునందు సంస్థానప్రజలకెట్టి హక్కులుండవలయునో సూచించిరి

సంస్థానప్రజలకు మతస్వాతంత్ర్యము, వాక్స్వాతంత్ర్యము, ఉండవలయును వీరికితర పౌరసత్వములుకూడ ప్రసాదించవలయును.

దివాన్ బహదూర్ మోచెర్ల రామచంద్ర రావు పంతులుగారు సమాహార భారత వర్షమునందు సంస్థానముల యందలి ప్రజల విషయమై కొన్ని యాలోచనార్హములగు నంశములు గలవని యొక ప్రకటనను పంపి చిరి సమాహార విధానము నందు సంస్థాన ప్రజల హక్కులను గూడ యోచింప వలయునని వీరు సూచించిరి

ఈ సంస్థాన ప్రజలకు భవిష్యద్విధానము నందు కలుగ వలసిన యధికారము లెవ్వి? సమాహార ప్రభుత్వమునకును సంస్థాన ప్రజలకును గల సంబంధ మెట్టిదియను నంశములను నిర్ధారణ చేయ వలయును.

బ్రిటిషు భారతీయప్రజలు తమహక్కులను ప్రకటించ వలయునని ప్రభుత్వము వారిని కోరు చున్నారు. అట్లు ప్రకటితములైన హక్కుల కేనం దర్భమున నయినను భంగము కలుగకుండ నుండ వలయునని [illegible] చాలకాలము నుండి కోరు చున్నారు

బ్రిటిషు ఇండియనులకే యీ స్వత్వనిర్ణయ [illegible] సంస్థాన ప్రజలకు వారి వారి హక్కులను నిర్ధారణచేసి ప్రకటించుట యంతకన్న నవసరమనియే చెప్పవలయును

అట్లు నిర్ధారణ చేయుటకు క్రింది విషయ ములు తోడపడ గలవని దివా. బ॥ రామచంద్ర రావుగారు ప్రకటించిరి —

సంస్థాన ప్రజల హక్కులు

౧ సంస్థాన ప్రజల శరీరములును ఆస్తులును అప్రతిహతములుగ నుండ వలెను

౨ అంతరాత్మకును మతమునకును స్వేచ్ఛ కలుగ వలెను

3 బహిరంగముగ సభలను సమావేశము లను జరుపుటకు హక్కు కలుగ వలెను

౪ న్యాయ స్థానములయందరును సమానులుగ నే యుండ వలెను

౫ న్యాయ శాస్త్రములను బట్టి ప్రతినింది తుడును విచారణకు పాత్రుడుగ నుండవలెను

౬ ప్రతిపౌరుడును స్వేచ్ఛగ రాకపోకలు జేయుటకును మతాది నిర్బంధములు లేక తనయిష్ట మువచ్చిన యుద్యోగ వ్యాపారముల యందుండు టకు హక్కుండ వలెను

౭ ఆర్థికావసరాల నభివృద్ధిచేయు నుద్దేశముతో పౌరులు సంఘములు కార్యక్రమమును బూను టకు హక్కుండ వలెను

౮ పౌరులందరు నాయుధ ధారణ కర్హులుగ నుండ వలెను

౯ సంస్థానముల యందలి పౌరులందరును ప్రారంభ విద్యనందుటకు హక్కుగలిగి యుండ వలెను

౧౦ స్త్రీలకును పురుషులకును పౌరసత్వ ములు సమానముగ నుండ వలయును

౧౧ గ్రామబావులు కోష్ఠి నిర్మాణములు మొదలగు ప్రజా సమావేశ స్థలములకు బోవు నధికార మందరికి నుండ వలెను

అని యీ పదునొకండు సూచనలను చేసిరి

పటేలుగారి శరీరస్థితి

డిసెంబరు 28 వ తేదీన డా॥ [illegible] పటేలు [illegible] పటేలుగారు [illegible] పరీక్షించిరి [illegible] లుగారు చాల బలహీనముగా నున్నారు [illegible] వ్యాధి మూలకముగా [illegible] రక్తపు పోటు అధికముగా నున్నది [illegible] పార్శ్వమున [illegible] పడనారంభించియున్నది పటేలుగారి [illegible] మాత్రమే [illegible] [illegible] పనులు [illegible] ప్రస్తుతము [illegible] మీదు [illegible] మున్నది [illegible]

ఆంధ్ర బాలికల కున్నత విద్య

ప్రభుత్వము వారిచే నడుపబడుచున్న బాలికా పాఠశాలలందు ఉర్దూ మాతృభాషగా గల వారి కన్ని యనుకూలమైన సౌకర్యములు గలవు. హైదరాబాదు నగరమునందు జనానా కాలేజికూడ గలదు. ఉస్మానియా విశ్వవిద్యాలయపరీక్షలందారి తేరుటకు వారి కవకాశము సమకూర్చబడినది. ఎందరో మహమ్మదీయ బాలికలు ఉన్నత విద్యను సంపాదించుటకు ప్రయత్నించుచున్నారు. గోషాపద్ధతి వారిలోనిట్టు లున్నను విదేశములకేగి జ్ఞానాభివృద్ధి గాంచువారు కూడ బయలు దేరినారు. ఇదియెంతయు మోదావహంబు కాని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాట భాషలు మాతృభాషగా గల బాలికల కొరకు ప్రాథమిక విద్యా సోపానమునకు మించిన మెట్టుగాన వచ్చుటలేదు ప్రభుత్వమువారీ విషయమును దలపెట్టుటకు గూడ నవకాశము ప్రజలచే గల్గించ బడినదని చెప్ప సాహసించజాలము హనుమకొండయందుపాధ్యాయినుల కొరకు బోధనాభ్యాసన పాఠశాల స్థాపితమై చాలకాల మైనది. కాని బోధకురాండ్ర కరవుదీర లేదు. ప్రాథమిక పాఠశాలల కొరకే సమర్థులగు నుపాధ్యాయినులు దొరకుటలేదు ప్రభుత్వేతర పాఠశాలల కార్యనిర్వాహకులకీ విషయ మనుభవైకవేద్యము ప్రాథమిక విద్యకంటె నెక్కువ విద్యను గరపు పాఠశాలలే లేనపుడు సమర్థులగు బోధకురాండ్రు దొరక నవసరమని వాదించువారుండ వచ్చునుగాని వారి వాదము ప్రస్తుతము మనలో బాలుర కొరకున్న విద్యా విధానము ననుసరించి యుండనోపు కాని బాలికల కొరకు కర్వేగారి పద్ధతిపైన పూనాలో నున్నట్లు విద్యా విధానము నేర్పరిచినచో పలువురు బాలికలు ఉన్నత విద్యా వ్యాప్తికి ఆమోదించెదరు చాకలిపద్దు వ్రాయుటతో మన బాలికలు తృప్తి చెంద జాలరు వారికి ప్రపంచ జ్ఞాన మవసరము పూర్వము నాటి మన గ్రంథ సముదాయములో నిమిడియున్న సారమును వారు గ్రహించ వలెను దేవభాషయగు సంస్కృతము నందు వారికి కించిత్తు పరిచయమైన ప్రస్తుత విద్యగలిగించ జాలము

మూడు సంవత్సరముల క్రితము హైదరాబాదు నగరమునందు స్త్రీవిద్యాభిమానులగు కొందరు మహాశయులీ విషయమున ఉన్నత పాఠశాలను బాలికలకొరకు స్థాపించి పునాది వైచిరి. ఆంధ్ర మహారాష్ట్ర హిందీశాఖలను దీనియందు నెలకొల్పి వేర్వేరు భాషలందు నిపుణురాండ్రగు నుపాధ్యాయినుల నేర్పాటుచేసిరి ఆంధ్రేతరులవలననెక్కువ ద్రవ్యసహాయము లభించినది దీనికి శ్రీమతి సులోచనాబాయిగారు కార్యదర్శినిగా బని చేయుచున్నారు. శ్రీయుత రామచంద్రనాయకుంగారు కోశాధ్యక్షులుగానుండి ద్రవ్యమునకే కొఱతయు లేకుండ ప్రయత్నించుచున్నారు. కాని ఈ మూడు సంవత్సరముల కాలములో మహారాష్ట్ర, హిందీ శాఖలు అంతరించి ఆంధ్రశాఖయే నిలిచినది. దీనికి కేంద్రసంఘ కార్యదర్శియగు శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారి పట్టుదలయే కారణము మాధ్యమిక తరగతులింకను ఏర్పడినవి ఈ సంవత్సరము మాధ్యమిక పరీక్షజరుగును. అనుభవమువలన నిటి పాఠశాల [illegible] గృహము లేకున్న [illegible] బాగుగా నుండగలదన్న విశ్వసము కలిగినది మాధ్యమిక శిక్షణ బడసిన వారికొరకు ఉన్నత తరగతు లేర్పడవలసి యుండును ధనాభావముచేతగాని, ఇతరభాషల తరగతు లంతరించినవన్న నెపమున కార్యనిర్వాహకుల అశ్రద్ధవలనగాని ఉన్నతతరగతులేర్పడని యెడల ప్రయత్న మింతటితో నంతరించవలసినదేనా? ఆంధ్రులు ఆంధ్రేతరులపై నెంతకాలము ఆధారపడి యుండెదరు! ఈ విషయమున సానుభూతిగల ఆంధ్రులు లేనే లేరా! దేవరకొండలో జరుగనున్న ఆంధ్ర మహాసభ యొక్క ద్వితీయ సమావేశమునందీ విషయము చర్చింపబడునని నమ్ముచున్నాము. (వ. వ)

వి. జె. పటేలుగారి యారోగ్యము

భారత ప్రభుత్వ ప్రకటన

పూర్వపు భారతశాసనసభాధ్యక్షులగు వి. జె. పటేలుగారి యారోగ్యమునుగూర్చి కొన్ని యపోహలు ప్రబలియుండుటచే భారత ప్రభుత్వమువారీ క్రింది ప్రకటనను గావించిరి

గత ఆగష్టు మాసమున క్రిమినలు లాసవరణ చట్టము క్రింద 6 మాసముల ఖైదుకు విధింపబడిన వి. జె. పటేలుగారు సకల సౌకర్యములుగల అంబాలా జైలులో నుంపబడిరి. కాని వారు జైలులో ప్రవేశింపబడిన కొలదికాలములోనే వారి యారోగ్యము అసంతృప్తిగా నుండుటయు ప్రారంభించెను అప్పుడు వారికి పంజాబు వాతావరణము ప్రతికూలమయి పంజాబులోని శీతకాలము వారి యారోగ్యమునకు సరిపడకుండ నుండుటచే వారిని యచ్చటనుండి వేరొక రాష్ట్రమునందలి జైలుకు మార్చుటనుగూర్చి పర్యాలోచింపబడినది ఇంతలో పంజాబు ప్రభుత్వమువారు లాహోరులోని కింగు ఎడ్వర్డు వైద్యకళాశాలా ప్రిన్సిపాలుగారగు లెఫ్టినెంట్ కర్నలు హార్పరు నెల్సనుగారిని అంబాలా సివిలుసర్జనుగారగు లెఫ్టినెంటు కర్నలు [illegible]గారితో గూడ వి. జె. పటేలుగారిని పరీక్ష చేయుటకు నియమించిరి 24 వ నవంబరు మాసమున వీరిరువురు పటేలుగారిని బాగుగ పరీక్షించి వారియారోగ్యము విషయమయి యాందోళనజెంద బనిలేదని వచించిరి ప్రస్తుతము పటేలుగారి యారోగ్య భంగమునకు కారణము కారాగారవాసము కాదని వారిరువురు దృఢాభిప్రాయులయిరి

వైద్యోద్యోగులు పటేలుగారు వేరొక జైలుకు పంపబడుటకు తగియున్నారని చెప్పగా వారిని వైద్య సహాయముతో చెన్నరాజధానిలోని కోయంబత్తూరు జైలుకు మార్చుట యయినది పంజాబులోకంటె కోయంబత్తూరులోని శీతోష్ణ పరిస్థితులు పటేలుగారి యారోగ్యమున కనుకూలము గనే యున్నవి పటేలుగారి యారోగ్యమును గూర్చి పంజాబు వైద్యోద్యోగుల సూచించిన పరీక్షలను ముఖ్యముగ నిర్వర్తించుచు తద్విషయమయి భారత ప్రభుత్వము వారికి నివేదించవలెనట్టు మద్రాసు ప్రభుత్వమువారికి తెలియజేయబడినది వి. జె. పటేలుగారు కోయంబత్తూరు జిల్లా వైద్యోద్యోగియగు లెఫ్టినెంటు కర్నల్ క్రీసరుగారును కోయంబత్తూరు సెంట్రల్ జెయిలు సూపరింటెండెంటు గారగు లెఫ్టినెంటు జె. డబ్లియు. మెకొనెకయిగారి చేతను పరీక్షింపబడిరి వారుకూడ పటేలుగారి యారోగ్యమును గురించి యాందోళన పడనక్కరలేదనిరి

పటేలుగారికి అన్ని తరగతి సౌకర్యములొసగబడెను వారికి ప్రత్యేకముగ కొంతమంది ఖైదీలుగూడ నియమింపబడిరి వారిలో వంటచేయుటకు ఒక గుజరాతీ నియమింపబడెను.

వల్లభభాయి పటేలుగారి కేసు విచారణ

జనవరి 6 వ తేదీకి వాయిదా వేయబడెను

బొంబాయి నాలుగవ రాజధాని మేజస్ట్రేటు గారి వద్దకు సర్దారు వల్లభభాయి పటేలుగారి కేసు విచారణకు వచ్చినప్పుడు పబ్లిక ప్రాసిక్యూటరుగారు 6 వ తేదికి వాయిదా కోరిరి

పెక్కుమంది సర్దారుగారి కేసు విచారణ ప్రధాన రాజధాని మాజిస్ట్రేటు కోర్టులో 20 వ తేది జరిగినట్లయి ప్పుడుకూడ నచ్చటనే జరుగునని [illegible] నచ్చట జరుగదని నిరాశతో గిర్గాంలోని వారలుగ తెలిసిన తోడనే వారు రాజధాని కోర్టుకు బయలుదేరిరి.

పబ్లిక ప్రాసిక్యూటరుగారు ప్రధాన రాజధాని కోర్టు కేసుండుటచే యీకోర్టువారిని వాయిదా కోరిరి

అంతట మాజిస్ట్రేటుగారు సర్దారుగారిని వాయిదా వేయుటవలన మీకేమైన యభ్యంతరము కలదేమో యని ప్రశ్నింపగా సర్దారుగారు "నేను కోర్టు విచారణలో పాల్గొనని వాడనైనను విచారణార్థమై ఖైదీగానే నుంచబడిన దినములు జనవరి 6 వ తేదికి సరిగా ఒక మాసము పూర్తియగును ఈ విచారణ ముగియుటకు నొకయర్ధగంటలో ముగిసి యుండ నోపునది" అని ప్రత్యుత్తరమొసగిరి

అది విని మాజిస్ట్రేటుగారీ విషయమున దానేమియు జేయజాలమనిరి

సర్దారుగారు — ఆ విషయమును గూర్చి ప్రస్తావించుటకు మాత్రమే మీతోనంటిని నేనింతకంటె యెక్కువ యేమియు జెప్పవలసికొనలేదు

మాజిస్ట్రేటు — ఈ విషయములో నేనేమియు జేయ జాలను అయినను ఈ విషయమై మీ యొక్క యాక్షేపణను గూడ నమోదుచేసి కేసును 6 వ తేదికి వాయిదా చేయుచున్నాను

వారసత్వపు హక్కులు

ఇటీవల మద్రాసు పట్టణమున చనువువారికి శాస్త్రి సభలు మున్నగువాటియందు పాల్గొన్నవారికి వితంతూద్వాహ బిల్లునుగూర్చి బాగా తెలిసికొనుటకు వీలు లేకున్నది. ఏలనన బిల్లు ఒక విషయమునుగూర్చి కలదు. ప్రజలు మరొక యర్థమును చేయుచున్నారు. అది పొరపాటు. పండిత కేశవరావుగారి బిల్లునందు వితంతూద్వాహమువలన కలిగిన సంతానమునకు ఇట్టి హక్కులుండవలెనని యున్నది కాని వితంతూద్వాహ మవసరమని ఎచ్చటను లేదు

ధర్మశాస్త్రములందు చెప్పని రీతిగా కొందరు వివాహములు చేసికొనుచున్నారు. వీరికి కలిగిన సంతానము గతియేమి? వారు అనాథులుగా యుండవలసినదేనా లేక వారిని సుపుత్రులుగా భావించి హక్కులీయవలసినదా? దీనికి జవాబు వారికి హక్కులీయవలయును అనియే తేలును కొందరు సనాతన ధర్మీయులు వితంతూవివాహము ధర్మవిరుద్ధమని ఏల ప్రజలు తొందర చేయుచున్నారో తెలియదు. వీరి సనాతనధర్మము ఈ బిల్లుకొరకై యెగిరిపోవునదా, ఆటులైన మధ్వాచారిగారు సముద్రయానము చేసి అమెరికా కేగినపుడు సనాతనము కొట్టుకొనిపోయినదా? సనాతనులు సముద్రయానము చేయుటలేదా?

శాస్త్రములలో వేదములలోయని మొండిపట్టు మధ్వాచారిగారు సముద్రయానము చేసి [illegible] మధ్వాచారిగారు సముద్రయానమునకు వెలవరించిరి. కాలానుగుణ్యమునిదియేనా?

శ్రీమతి శకుంతలాబాయి

నిజాంసాగరు బందోబస్తు

ఆబ్పాషి నిబంధనలు

(గత సంచిక తరువాయి)

(౧౧) చెరుకు పండించు సులభపద్ధతి

చెరకు అధికముగ పండించుటకు యీ క్రింది పద్ధతుల ప్రకారము అమలు చేయబడును (౧) సేద్యగాండ్రకు చెరకు తోటల గూర్చి ప్రోత్సాహము నొసగబడును (౨) దీనికిగాను సరపతి శాఖనుండి అప్పు లిప్పించబడును. లేక తకావీ నొసగబడును, (౩) చట్టముల ప్రకారము వ్యవసాయ శాఖనుండి విత్తనము ఎరువు పరికరములు నొసగబడును. (౪) సులభముగాను చౌకగాను పచ్చి ఆకు ఎరువు దొరకుటకుగాను అటవీ శాఖవారి డిపోలు యేర్పరచుటకు ప్రయత్నింపబడును.

(౧౨) చెరుకు తోటలకై స్థల నిర్ణయము

చెరుకు తోటలకు పదనొండు మాసముల నీరు అవసరము. కనుక ఆబ్పాషి అధికారి అభిప్రాయాను సారము ఆయా గ్రామములలోని స్థలముల నిర్ణయముచేసి దాని పట్టిక తయారు చేయబడును ఈ పట్టిక తహసీలు కచ్చేరిలో నుండును. చెరకు తోటలు వేయువారికి ఈ విషయమును బాగుగ తెలుపుటకై గ్రామోద్యోగుల కర్తవ్యము చేయబడును.

(౧౩) చెరుకుతోటలకు గాను ప్రత్యేక సౌకర్యములు

చెరుకు పంటలు హెచ్చించుటకై యీ నిబంధనలు అమలులో నుంచిన తేదినుండి (౧౦) సంవత్సరముల వరకు చెరుకు తోటల ఫోసు ఎస్తు ధారాల బడులు ఒంబోడుమువారు నిర్ణయించిన ప్రకారము అవి ధారాకు రెండింతలు తరీధారా తీసుకొనబడును. ఈ (౧౦) సంవత్సరములు గడచిన పిదప దొరతనమువారు మరల యీ చెరుకు తోటల విషయమై గమనించి ఇంకేమయిన యేర్పాట్లు చేయవలసియున్న అందుకు తగు నిబంధనలు అమలులో నుంచెదరు.

(౧౪) కాలువక్రింది భూముల జమాబంది వార్షిక నివేదిక

ప్రతి సంవత్సరము కాలువ క్రింది గ్రామముల జమాబంది గూర్చిన రిపోర్టు రెండు భాగములుగా నుండును. (౧) వేరే నీటి వసతులక్రింద నున్న భూముల గూర్చి (౨) నిజాంసాగరు కాలువక్రింద నున్న భూములగూర్చి

రెండవ భాగమునకు సంబంధించిన భూముల రిపోర్టునందు దిగువ విషయములు ముఖ్యముగ వివరింపబడును

(౧) కాలువక్రింద ఇంతకన్న పూర్వమెంత భూమి తరి చేయబడుచుండెను దాని ౧౦ సంవత్సరముల సగటు వైశాల్యము ధారా యెంతవరకు నిర్ణయింపబడుచుండెను? కాలువ జారీయైన పిమ్మట ఎంతభూమికు హెచ్చెను ఎంత తగ్గెను ఎంత మాఫీ చేయబడెను. ఇతర హెచ్చుదల యెంత? ఇవి తెలుపు లెక్కల గోష్వార ముండును.

(౨) ఎంతభూమి సేద్యము చేయుటకై తాత్కాలిక నిర్ణయము జరిగెను. ఏయే విధములయిన భూములు సేద్యము చేయబడెను. ఇంక ఏవిధములైన భూములు, ఎంత మిగిలి యున్నవి దీనికి కారణము లేమి?

(౩) ఏతీరు భూమి యెంత స్థలము ఫికరా నంబరు (౧౨) ప్రకారము వేలము వేసి పైకము వసూలై జమా అయి యున్నది

(౪) కాలువక్రింది యున్న గ్రామముల లోవివియును కమీషనుల యున్న గ్రామముల లోని భూములలో యెంత బాగు చేయబడినది.

(౫) దీని ఫలితము కనుగొనుట ఇతర పరిస్థితులు ఈ ప్రకారము వ్రాసినరిపోర్టు స్పెషల్ తాలూకాదారు వినుకొంచిన పిమ్మట ఒకప్రతి సూబేదారి మహాశయునకు మరియొకటి భూమ్యాదాయశాఖ (మాల్గుజారీ) కును పంపును, భూమ్యాదాయ శాఖ కార్యదర్శి తన అభిప్రాయము వ్రాసిన పిదప ఆబ్పాషి శాఖవారికి తెలియుటకుగాను పంపబడును

(౧౫) కమ్మీ, మాఫి అమలు

కాలువక్రింది భూముల కమ్మీ, మాఫీ అమలు ఇంతవరకు అమలులోనున్న చట్టముల ప్రకారమును, లేక ఈ నిబంధనలయందు వివరింపబడిన ప్రకారమును చేయబడును,

(౨౦) నీళ్లు పంపకము దాని నిగ్రానీ

కాలువయొక్కయు పిల్లకాలువలయొక్కయు తూములయొక్కయు, నిగ్రానీ నీళ్లువిడచుట ఆబ్పాషీ శాఖవారిజిమ్మాలో యుండును. ఇట్లు పారిన నీళ్లుచిన్నకాలువలలోకి విడుచుటయు పారుటయు మాలు అధికారులు తగు నిగ్రానీ క్రింద కరేలు పట్వారీలతో చేయించబడును

(౨౧) పొలముల కాలువలు చేయు పద్ధతి

ఎల్లకాలువల నుండి చిన్న కాలువలు పొలములోకి చేయవలసి యుండిన యెడల ఉబ్జి కాలువ క్యూసిక్ ఫుట్టు క్రిందగా పండినయెడల—సాధారణముగా దీని నిర్ణయము స్పెషల్ తాలుక్దారు స్పెషల్ సుపరింటెండెంటు యోజించి దీని విచారించెదరు

(౨౨) కాలువ పారుటకు తహసీలు వారు ముందు చేయవలసిన పనులు

(ఏతాలూకా భూములు కాలువక్రింద నుండునో) అచటి వాడుకయు, అవసరమునుబట్టి వివిధ పంటల సేద్యమారంభించుటకుగాను ఏనెల ఏతేదిన కాలువలో నీరు పారించ అవసరముండునో దానిగూర్చి ఆబ్పాషీ అధికారులకు కనీసము రెండు నెలలు ముందు తహసీలు వారిచే తెలుపబడును

(౨౩) కాలువల యందు నీళ్లు తక్కువ అయిన యెడల యేమి చేయబడును

ఈ రెండవ ఫికరాక్రింది మూడవ విషయ ప్రకారము భూమ్యాదాయ శాఖవారు అభూమి గూర్చి ప్రతి సంవత్సరము నీరు పారుచున్నదనియే తలంచెదరు. నీటి లేమిచే ఆ భూమి సేద్యము కాజాలకున్న అమర్దాదు నెలలోను, అది పంట సమయములో అయినయెడల వరకు స్పెషల్ తాలుక్దారు ఎంత భూమి తగ్గింపబడునో, ఇది యే గ్రామములలో చేయబడునో ఆబ్పాషీ శాఖవారు తెలుపవలసి యుండును ఈ సంగతులు తెలిసిన పిమ్మట ఆయా గ్రామములలో యెంత భూమి సేద్యమగునో మాలు అధికారులు నిర్ణయించవలయును అందుకు తగిన యేర్పాట్లు చేయవలయును.

(౨౪) ముద్రింపబడిన ప్రకటనలు మరియు గ్రామ నక్షాలు

నీటి వసతుల యేర్పాటులు గొప్పగా చేయబడును. కావున స్పెషల్ తాలుక్దారు ముద్రింపబడిన ప్రకటనలు దరఖాస్తులును, కాలువక్రింది గ్రామముల నక్షాలును, అమ్మకముకుగాను [illegible] ముందుగ [illegible] దీనిచే తహసీల్ వారికిని గ్రామోద్యోగులకు [illegible] తెలుపబడును. వ్యవసాయకులు [illegible]

భూమ్యాదాయ సహాయ కార్యదర్శి

[illegible]

బహిరంగ లేఖ

శ్రీయుత దామోదర కృష్ణమూర్తి బి. ఏ. బి. ఎల్. అఖిల భారత పద్మశాలి మహాసభాధ్యక్షులు కాకినాడ గారికి—

ఆర్య వర్యా!

అఖిలభారత పద్మశాలీయ మహాసభ యొక్క ఆరవ సమావేశము హైదరాబాదులో తమ అధ్యక్షత క్రింద యుండు ప్రథమముగా జరిగి ఇప్పటికి సంవత్సరమునకు పైగా కాలము జరిగినది. కార్య బహుళ్య (ప్రతి సంబంధమైన) తప్పి యుండయ్యు తమకు స్వకుల సోదరుల అభివృద్ధి యెడ విశేషముగ నభిమానము గలదనుటకెన్నియో నిదర్శనములు గలవు పద్మశాలీయోద్యమాభివృద్ధి తమ పైననే ఆధారపడియున్నదని చెప్పుట కొంత స్తుతి వాక్యముగా తలంచవలదు. గత సభలో నేడవ సమావేశము ఏదరాబాదులోగాని కాకినాడలో గాని షోలాపురములో గాని జరుపుటకు నిశ్చయింపబడి యుండెను కదా! షోలాపురములోనే జరుపనున్న విశ్వాసము షోలాపుర వాస్తవ్యులు సభలో గనపరచి సభోత్సాహము నధిక గలిగి యుండెను కాని అచ్చటనిటనిల జగి ంజకీయ పరిస్థితులిందుకు ప్రతికూలములై యుండవచ్చు. మదరాసువారికే యుత్సాహము మరల నంకురించనే లేదని విన్నాను కాకినాడలో జరుపుటకు తామీ విషయమును గురించి ఆలోచించి ఆతకాలములో తీర్మానించుట యుక్తము పరథ. పూర్వమువలె సెక్యూరి కలో విలంబమునకు తామవకాశమును గల్పించరనియే మా విశ్వాసము

ఆరవ మహాసభ కార్య నివేదన మింతవరకు ప్రకటితము కాలేదా? వసూలైన విరాళము లెంతవరకు వసూలైనవి ఎట్లు వినియోగింపబడినవి పత్రికాముఖమున ప్రకటించెదరుగాక!

(పద్మశాలి సోదరుడు)

ఊహాపోహ ప్రపంచము—విచిత్ర జంతువు—అరవ మొత్తుకోళ్లు—పండిత్ సహీఫా—పులివన్నె గాడిద—ధర్మహానియా?—ఆపద్ధర్మము

పంజాబు నుండి వచ్చిన మధ్వాచార్యులు చాల విచిత్రం పురుషులు అని బాగా తేటపడినది మొన్న సనాతనీలకు అధునాతనీలకు వామన్ నాయకుగారి పుణ్యంవల్ల రెండు దినాల వరకు వేదాల మీద శాస్త్రిల మీద చర్చలు జరిగినవి గదా మధ్వాచార్లు బలే తమాషా తమాషా మాటలు విని పించినారు "మా కంతా నాలుగే వేదాలున్నాయి" అని అభిప్రాయ ముండేది కాని ఆచార్ల దగ్గర గింగిర వేదాలున్నవట అందరము నిర్ఘాంతపోయి నోరు తెరచికొని నిలబడితిమి నాలుగు వేదాలు చదివిన వాడే లేడనుకొంటుంటె మా నాయకుగారు గింగిర వేదాల విచిత్రం జంతువును యే కొండలనుండి పట్టి కొట్టించ్చిం డయ్యా అని నాకుమాత్రము చాల భయమయింది అయితే మా హైదరాబాదులో మా సర్కారు వారు ఒక విచిత్రశాల (అజాయబ్ ఖానా) తయారు చేస్తున్నారు. దానిలో మా ఆచార్లను పోసియ్యి కండా పట్టేసుకొని ఉంటే బాగుంటుందని నాకు తోచింది. "యీ గింగిర వేదాలు ఏమేమి చెప్ప వయ్యా" అని అడిగితే జవాబే లేదు. ఎన్ని మాట్లు అడిగినా బెల్లం కొట్టిన రాయిలాగా కూర్చున్నాడు

* * * * *

అరవ మొత్తుకోళ్లు

ఆసభకు కూడ ఒక విచిత్రం అధ్యక్షులు దొరికినారు ఆయన చూచేదానికి బాగా తుందుగా, నల్లగా, లావుగా ఆకార పుష్టిగా వున్నాడు కాని ఆయన కేమిజాడ్యమో ఎన్నాళ్లనుంచివుంటుందో గాని పురాణాలు అంటే చెంగున యెగిరి తన్నుక వచ్చేవాడు. అయితే మధ్వాచార్లు పురాణాలు చదువుకొని చెప్పులు అదవేసుకొని వింటూ ఉండే వాడు, కాని ఆర్య సమాజము వారు పురాణము పేరు యెత్తుకుంటె "ఖబర్దారు మళ్లీ పురాణం పేరు యెత్తితివా నేను చక్కగా మా యింటికే పోతాను సుమండీ" అనేవాడు అయ్యర్ గారు ఇదేమి అరవ మొత్తుకోళ్లురా అనకొని పూర్వం వుండే వాళ్లము మమంతా

* * * * *

ఆమోద పత్రము

యేది యెట్ల పోతే మాకేమి కాని సభలో యెవ్వరు గెలిచింది వోట్లు గీట్లు తీసికొని యెవ్వరు తీర్మానము చేయలేదు కదా! మీదు మిక్కిలి "పురాణాల మీద రేపు శాస్త్రార్థము చేస్తామయ్యా" అని ఆర్యసమాజవాండ్లంటే మధ్వాచార్లు "నేను రేపూరికి పోవాలె" అన్నాడు. అని మరీ కొన్నా న్నాడు. అంతేకాదు ఆయనకు ఒక "అమోద పత్రము" సమర్పించారు. ఆ పత్రములో ఆచార్లుగా రిని సర్వస్మృతములో పొగిడినారు. పొగడడమంటే సామాన్యంగా పొగడేదిగాదు. ఆచార్లను స్త్రీలిం గములతో పోల్చినారు. అయితే సనాతని సాంఘిక ఆచార్లతోటి గుట్టు ఏలాగా గుర్తుపట్టి నారో నాకు చాలా ఆశ్చర్యం కలిగింది.

* * * *

పండిత్ సహీఫా

ఆచార్లుగారు నిన్న లడ్డూలు గడ్డాలు అన్నీ తిని రైలుకు వేంచేసినారు మా "పండిత్ సహీఫా" గారు రైలు స్టేషనులో వారిని సాగనంపుటకు హాజరైరి "పండిత్ సహీఫా" గారికటీవల యెక్కువగా "వేద భగవాన్" మీద చచ్చే అంత ప్రేమ కలిగింది సనాతన ధార్మికులంటే ఆయనకు పంచ ప్రాణాలు పైకి అమాంతంగా లేచిపోతావి మొన్న శాస్త్రార్థాలల్లో కూడ గడ్డం చిక్కు తీస్కుంటూ మధ్వాచార్ల పక్కన కూచోని ఉన్నాడు నిన్న రైలులో మధ్వాచార్లకు పూలదండవేసి చేతులు జోడించుకొని యిట్లా అన్నాడట "పూజ్యపండిత్! మీరారా దుర్మార్గులైన ప్రతిపక్షులపై సంపూ ర్ణముగా జయం పొందినందుకు చాలా సంతోషం అయింది అదేం మాట యీ వేళ సర్కారువారు మీ మతం మీద తొక్కుతారు రేపు మామతం మీద హత్తా వేస్తారు! ఎవరైతేనేమి పాపము! మీధర్మం మీకు యెప్పటిలాగా వృద్ధిగాలా" అని యేమేమో లెక్చరు కొట్టాడట!

* * *

పులివన్నె గాడిద

పూర్వము ఒకతూరి ఒక గాడ్దెకు పెదపులి తోలు గప్పి కాపువాండ్ల చేన్లో విడిచినాడు చాకలి వాడు కాపువాండ్లంతా బెదిరి దాని జోలికి పోయిన పాపానికే పోలేదు. కాని గాడ్దె ప్రబలి ఓండ్ర పెట్టింది కాపువాండ్లు అస్సలు "హాస్యం గుర్తుపట్టి దాని నడుము విరిగేలాగు చావమోదినారట సహీఫాను జూస్తే నాకా కథ జ్ఞాపకం వస్తుంది

* * *

ధర్మహానియా?

వితంతువులు వివాహము చేసికొనినయెడల ధర్మహాని కలుగుచున్నది కాని వ్యభిచారమునకు దిగినచో హాని కలుగదా? ధర్మమునకు హాని స్త్రీలు వ్యభిచారులైనపుడు కలుగును కనుక ధర్మ రక్షకులమని చెప్పుకునేసనాతనులు ధర్మహాని కలుగ రాదని కోరుచుండవచ్చును కాని దినిచేనేమైన ఫల ము కలుగుచున్నదా? లేక చో కాలానుసారము మార్పులు కలుగకూడదా? ఆయా కాలములందలి స్థితిగతులనుబట్టి శాస్త్రములును, ఆచారములును మారలేదా? మన నిత్య నడవడికలకును శాస్త్ర విధులకును భూమ్యాకాశ భేదము కలవు కదా! కనుక యేపద్ధతిపై ధర్మరక్షణ మగునో అది యా చరణలో నుంచవలయునుకాని యెన్నో వందల సం వత్సరములనాటి శాస్త్రములను సంరక్షించుటకై పూనుకొన్న లాభము లేదు

* * *

దురభిప్రాయము

ఈ బిల్లును బుజ్జగించుకొనుటలో చాల మంది పొరబడుచున్నారు. ఇది శాసనమైన మొదలు ప్రతి వితంతువును పెండ్లిచేసి తీరవలయునని అనుకొనుచున్నారు. వివాహము చేసికొంటానని అన్న యువతులను వివాహం చేసికోనివ్వాలని ఈ బిల్లు చెప్పుచున్నది అట్లు చేసికొన్నవారికి సంతానము కలిగిన వివాసను హక్కు వుండాలె యింతమాత్రానికి ఇన్ని తంటాలెందుకు? శాస్త్రిలెందుకు? బ్రహ్మ చారిణులై యుండదలచిన యువతుల నీ బిల్లు అటంకపరచదు ఉదయము నుండి సాయంత్రము వరకు జేయు కార్యములకు ధర్మశాస్త్రిలు పాటిం చుట లేదు కాని యీ యొక్క విషయము గూర్చి ఇంత పట్టుదల యెందుకో!

* * *

ఆపద్ధర్మము

సనాతన ధర్మీయులు కొన్ని ఆచారములకు ఆపద్ధ ర్మమని చెప్పి సమర్థించుకొనుచున్నారు ఆపద్ధర్మము ఒక పురుషునకేకాని స్త్రీకు లేదా? వితంతువులకు కూడ ఇది ఆపద్ధర్మము అందుకే వివాహము చేయవలయునంటోల ఈగోలగోలచేయుటకు వీలులేదు. సనాతన ధర్మీయులారా! బ్రహ్మచారిణులై యుండజాలని వితంతువు వివాహము చేసికొనిన దేశానికి మతానికి లాభము, కాని హానికాదు

కావలయును—

..... ప్రతినిధులకు

భారత దేశపు గొప్ప ఇన్సూరెన్సు కంపెని ప్రతినిధులై ఒకి నెలయి లేక సెంచు కాలము నకు వందనూరాయిలు సంపాదించుట కష్టమైన పనికాదు అనుభవము కూడ అంతగా అవసరము లేదు పూర్తి కాలము లేక కొంత సమయము పనిచేయువారు నిజాం రాష్ట్రము, నడిమి అన్ని స్థలములలో మా ప్రతినిధులుగా నుండుటకు వెంటనే కావలయును ౧౯౩౭ జనవరి ౧౫ వ తేది వరకు ఏజ. ఈ. పోస్టాన్స్ C/O ఎం మిర్జా కంపెని కంపెన విలాసమునకు వ్రాసి తెలిసికొనుడు, లేక సాయంత్రము ౫ నుండి ౭ గంటలవరకు స్వయముగా వచ్చి తెలిసికొనవచ్చును జనవరి ౧౫ వ తేది పిమ్మట పై వారికి C/O పోస్టు మాస్టరు, ఇంపీరియల్ పోస్టు ఆఫీసు, సికింద్రాబాదు, అని వ్రాయవలయును

ఒక పంతులు కావలెను

పోస్టుఫారమువరకు తెనుగు ఇంగ్లీషు బాగుగా చెప్పగలవారు కావలయును వేతనము నెలకు రూ. ౧౦-౦-౦ లు యివ్వగలము బాగుగా చెప్పిన ౩ సంవత్సరములవరకు ఉంచగలము. రాదలచినవారు ఈ దిగువ విలాసమునకు తమ విద్యార్హత సామర్థ్యములతో సహా దరఖాస్తు తెలుపగలరు.

వేముపల్లి వెంకటకృష్ణయ్యగారువకీలు
సూర్యాపేట తాలూకా నల్లగొండ జిల్లా.

గోలకొండపత్రిక

ప్రమాదీచనామ సం॥ర పుష్య శు॥౧౧

బుధవారము

సంస్థాన ప్రజల హక్కులు

భారత దేశముయొక్క రాజ్యాంగ విధానము నిర్ణయించు సమయమున బ్రిటీషు ఇండియా ప్రజల యొక్కయు స్వదేశ సంస్థానాధీశులయొక్కయు హక్కులగూర్చి ఆలోచింపబడు చున్నది, కాని స్వదేశ సంస్థానములందలి ప్రజలగూర్చి శ్రద్ధ వహింపబడుటలేదు వీనిలో ఔంధు సంస్థానము వంటి యే చిన్న రాష్ట్రములోనో తప్ప తక్కిన చోట్ల ప్రజల జన్మహక్కులకే రోధము కలుగు చున్నది వాక్స్వాతంత్ర్యమరికట్టబడినది పెక్కు సంస్థానములలో నిరంకుశ పరిపాలనము చెక్కు చెదరకుండ జరుగు చున్నది స్వదేశ ప్రభువరేణ్యుల పాలనమున స్వాతంత్ర్య మనుభవించవలసిన ప్రజలు పారతంత్ర్యమున మునిగి తేలుచున్నారు అయినను వీరిని విచారించు వారేలేరు బ్రిటిషు పార్లమెంటు వారు బ్రిటిషు ఇండియా ప్రజల హక్కుల గూర్చి సైమను సప్తకమును సంస్థానాధీశుల అధికారముల గూర్చి బట్లరు కమిటీని, నియమించిరి ఈ కమిటీ వారు రహస్యముగ విచారణ గావించిరి ప్రజలు తమ మొఱలాలకించ వలసినదని నెత్తినోరు కొట్టుకొని మొత్తుకున్నను లాభము లేక పోయెను తుదకు రౌండుటేబిల్ సమావేశము నందు కూడ సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్య మొసగ బడలేదు

సంస్థాన ప్రజలు ప్రభుభక్తి పరాయణులు అయినను వారిభక్తికి తగుఫలితము లభించుటలేదు గుండ్రబల్ల సమావేశములో సంస్థానము తరఫున నేమి సూచనలు గావింప వలయునో మైసూరు ప్రభుత్వము వారు ప్రజా ప్రముఖులతో నాలోచించిరి కాని స్వదేశ సంస్థానములలో నాయక మణియగు నిజాం రాష్ట్రమున అటి యవకాశమే ప్రజలకు లభించలేదు దీనికి రాష్ట్రప్రజలు లండనులో జరుగునట్టి గొప్ప సభకు సూచనలు గావించ వలసిన శక్తివంతులు గాకుండుటయో, లేక ప్రభుత్వము ప్రజలయెడ సద్భావము కలిగియుండ కుండుటయో, కారణమై యుండ నోపును ప్రజలు విజ్ఞానవంతులు కారని చెప్పుటకు వీలులేదు రాజకీయ విషయములలో ప్రవేశము గలవారు అధిక సంఖ్యాకులులేకున్నను, రాష్ట్రమునకు వన్నెదెచ్చు వారు కొందరైనను గలరనుట నిర్వివాదాంశము

ముఖ్యముగ తెలుప దలచిన దేమన సంస్థాన ప్రజల జన్మ హక్కులకే భంగము కలుగు చున్నది. కనుకనే దివాన్ బహాదరు మోచర్ల రామచంద్రరావుపంతులుగారు భారతదేశభవిష్యత్ రాజ్యాంగ విధానమునందు సంస్థానములయందలి ప్రజల హక్కులగూర్చి కొన్ని సూచనలు గావించుచు, వానిని రౌండుటేబిల్ సభ వారాలోచింప వలయునని కోరు చున్నారు వారి సూచనలు గొంతెమ్మ కోర్కెలనుటకు వీలులేదు. వలయన వారు నివేదించిన పదునొకండు సూచనలు ప్రజా జన్మ హక్కులు ప్రతి నాగరిక ప్రభుత్వమట్టి అధికారములను ప్రజల కొసంగినది. ప్రజలకట్టి హక్కులులేని రాష్ట్రము నాగరికత కాలుపెట్టు కాజాలనదని రాజకీయ వేత్తల అభిప్రాయము భారత ప్రభుత్వమునకు లోబడి యుండ గూడదనియు, స్వతంత్రులమనియు, పూర్వము చేయబడిన ఒడంబడికలలో మార్పులు జేయవలసి యున్నవనియు, కోరునట్టి సంస్థానాధీశులు తమ ప్రజలపై మానవ మాత్రులని చెప్పుకొనుటకు వీలు లేనట్టి విపరీతమైన నిర్బంధములనమలులో నుంచుచేల పశుప్రాయులనే పరిపాలింప దలచిరి కాని మానవ మాత్రులను కాదా? జన్మ హక్కులు ప్రసాదించి నంతనే తమ రాజరికమునకు హాని కలుగునా? లేదు ప్రజలకన్ని విధముల సమపాయములు కలిగించిన వారికి ప్రభువుపై భక్తి హెచ్చునుకాని తగ్గజాలదు

ఈసందర్భమున నొక విషయము విచారింప దగి యున్నది రౌండుటేబిల్ సభా ఫలితము గూర్చి విచిత్ర వదంతులు బయలుదేరు చున్నవి ఈసమావేశము వలన బ్రిటిషు ఇండియా రాజ్యాంగ విధానమే సంతృప్తి కరముగ నిర్ణయింప బడుటకు అవకాశములు లేవని సందేహ పడుచున్నప్పుడు, సంస్థాన ప్రజలగూర్చి రామచంద్రరావు పంతులు గారు జేసిన సూచనలు అరణ్య రోదనములగునేమో యని సందేహించ వలసి వచ్చుచున్నది

నిజాం సాగరు ప్రాజెక్టు

వ్యవసాయ మభివృద్ధి పరచుటకు మన ప్రభుత్వము వారు చాల కృషి సలుపు చున్నారు ఈవిషయమున వీరు జేయుచున్న పనులలో ముఖ్యమైనది జలాశయములనిర్మాణము. నీటివసతులు లేనందున మన దేశమున యెంతయో ప్రదేశము బీడుగ నుండుచున్నది తగునీటి వసతులున్ననే భూమి సేద్యమగుటకు వీలుగలదు ఈవిషయమును దృష్టి యందుంచుకొని మనప్రభుత్వము వారు మూడుకోట్ల రూపాయిలు వెచ్చించి నిజాం సాగరు ప్రాజెక్టు నిర్మాణము గావించిరి ఈ జలాశయపు కాలువల వలన నాలుగు తాలూకాల యొక్క ౧౫౫ గ్రామములలోని ౨౭౫౦౦౦ ఎకరముల కు నీరు పారుటకు వీలుకలదనియు, దానికై తగు యేర్పాట్లు చేయబడినవనియు, బీడుగా నున్న భూములు పట్టాలపై నొసగ బడుననియు, ఈ కాలువల క్రింది భూముల సేద్యము చేయువారికి అన్ని విధముల సౌకర్యములు కలిగించ బడుననియు, భూమ్యాదాయ శాఖవారు ప్రత్యేకముగ ఈ ప్రాజెక్టు క్రింది భూములు గూర్చి చేసిన నిబంధనలవలన దెలియుచున్నది భూములు లేక పరితపించు వారికిని, వృత్తి లేక అల్లలాడు వారికిని, నూతన పద్ధతులపై వ్యవసాయము చేయ దలచిన విద్యాధికులకును, ఈ కాలువ క్రింది భూములను చేపట్టుట లాభప్రదముగనుండక పోదు. ప్రభుత్వమువారు చేయు సత్కార్యముల ఫలమును భవించుట ప్రజల విధ్యుక్త ధర్మము. కనుక వ్యవసాయము పై అభిలాష గలవారు ప్రభుత్వము వారొసగుచున్న యీ యవకాశము నుండి లాభముపొందెదరుగాక యని కోరు చున్నాము.

స్థానిక వార్తలు

ప్లేగు రిపోర్టు

హైదరాబాదు ... హైదరాబాదు నగరము నందు ౧౨ వ తేది వ్యాధిగ్రస్తులై ౭ గురు మరణించిరి వ్యాధి ప్రారంభమైన నాటినుండి ౧౦౬౨ మంది వ్యాధిగ్రస్తులై ౬౩౦ మంది మరణించిరి.

దౌరా

కోతులఖ్ వార్డు ... సా॥ ... తేదీనాడు గుల్బర్గాకు దౌరాపై వెడలెదరని తెలియుచున్నది

[ఎచ్ ఎమ్ ఎస్]

నియామకము

మహారాజా బహాదుర్ ఏ డి సి యగు కెప్టన్ అలావొద్దీన్ సా॥కు బదులు కెప్టన్ సయ్యదు ... సీం సా॥ నియమింపబడిరి.

ఆబ్కారి శాఖ

నల్లమంచు ... పదవిపై ఆబ్కారి ... ఇన్స్పెక్టరుగా నున్న ... సా॥ ఆరు నెలల కొరకు నియమింపబడిరి

వరంగల్లు ఇంటరు కాలేజి

వరంగలు ఇంటర్మీడియేటు కాలేజి మదద్గారు పదవిపై మౌల్వీ మహమ్మదు ... సా॥ ఎం ఎస్ సి ... ౧౧౧౦ ... వేతనముపై నియమింపబడిరి

రాకపోకలు

జనాభా పరిగణన శాఖాధ్యక్షులగు మౌల్వీ ... సా॥ ఢిల్లీ అగ్రాకు వెడలిరి

భూమ్యాదాయ శాఖామంత్రుల పర్సనల్ అసిస్టెంటు అగు మౌల్వీ మహమ్మదు ... సా॥ కొన్ని దినముల సెలవుగైకొని ఆరుణాచలమునకు వెళ్లిరి.

భూమ్యాదాయ శాఖ సహాయ కార్యదర్శులగు మౌల్వీ సయ్యదుఅలీ ... సా॥ ... సెలవు గైకొనిరి

సెలవులు

... వలన ఫర్వర్ది ౧౧, ౧౩, ౧౪, ౨౫ ... తేదీలు సెలవులుగా కంటీకరింపబడినవి

విద్యార్థి సంఘము

గత శుక్రవారము నాటి సాయంత్రము నాలుగు గంటలకు నవాబు ... సా॥ బి. ఏ. ... హైదరాబాదు విద్యార్థి సంఘ సమావేశము జరిగెను. ముందు ఇద్దరు విద్యార్థులు ఇంగ్లీషునందు విద్యార్థుల ప్రాముఖ్యతను వెల్లడించుచు ఉపన్యాసముల నొసగిరి తరువాత మౌల్వీ ... సా॥ ... హైదరాబాదు రాష్ట్రమునందు జరిగిన విద్యాభివృద్ధిని తెలుపుచు ఉస్మానియా విశ్వవిద్యాలయము విద్యాభివృద్ధి యొనర్చెననియు ఈ విశ్వవిద్యాలయ విద్యార్థులు హిందూ దేశమునందే కాక విదేశములందును ప్రఖ్యాతి గాంచిరనియు తెలిపిరి. ఉస్మానియా కాలేజి ప్రొఫెసరులగు మౌల్వీ ... సా॥ ఈసంఘ స్థాపనమునకు సంతోషము వెలిబుచ్చుచు ఇది సంఘీభావము వృద్ధి పొందించునని తెలిపిరి.

[ఎచ్. ఎమ్. ఎస్]

అటవీ శాఖ

... నాయబు నాజంలగు మిసర్ ... స్థానమున మదద్గారుగా నున్న మహమ్మదు ... సా॥ ఒక సంవత్సరము పరిశోధనము నియమింపబడిరి

హంతకులు పట్టుబడుట

... ఎవరో దుండగీడు ... చంపి ... ఒక ... హత్యగావింపబడెనకదా? ఇప్పుడు ... హత్య చేసినవారను ... పట్టుకొన బడిరని తెలియుచున్నది

ఎచ్.ఎమ్.

ఆర్య సమాజ సభ

ఆదివారము సాయంత్రము ... ధర్మము ... ఆర్య ... ఎమ్.

[illegible]

జపాను దేశపు స్త్రీలు

జపానీయులు పొట్టిగాను బలశాలులుగను యుండిగాయుం ను వారి మొగము సుందరముగా నుండును. వారి మానసిక స్థలలో మర్యాద శాంతస్వభావము క్రమశోభయుట. శాంతి కార్యదక్షత పరిశ్రమలయందభిరుచి నిపుణత్వము ముఖ్యముగా చెప్పదగినవి యూశ్వరుడా దేశీయులకే సుగుణములను వరములుగా ప్రసాదించియున్నాడు.

ఉడుపులు

స్త్రీల యుడుపులు మిక్కిలి విచిత్రములుగా నుండు. సాధారణముగా స్త్రీలుగాని పురుషులు గాని అల్లికపని యుబడిన పట్టువస్త్రములను అద్దకపుబట్టలను ధరింతురు. శరీరము యొక్క పైభాగమునుండి మోకాళ్ల క్రిందివరకు పొడవైన యంగరఖాలను ధరింతురు, ఈ యంగరఖా లెప్పుడు మడిమలవరకు వ్రేలాడుచుండును స్త్రీలు శృంగారమునకై తాము ధరించిన యంగీపైగాని కోటుపైగాని నడుమునకు చక్కని వస్త్రమును పడుకుగ చుట్టుకొందురు. పట్టువస్త్రములు ప్రాయికముగా బుటేదారు పనిచేసినపట్టు బట్టలైయుండును, కాళ్లకు కొయ్యతో చేయబడిన పాదుకలు ధరింతురు. స్త్రీ పురుషులిన్ని వేళలందును కాళ్లకు మేజోళ్లను తొడిగికొనియే యుందురు. కాలిబొట్టవ్రేలు మాత్రమే మేజోడునుండి వేఱుపరుపబడియుండును. ఇట్టి యుటచే పాదుకలతో డికి నడుచుట సులభమగును వారు తొడిగికొను పాదుకలు మిక్కిలి బరువుగాను యెత్తుగా నుండును అభ్యాసము లేనివారెవ్వరు వీనిని తొడిగికొని నడువలేరు, పురుషులు తమ యోగ్యతనుబట్టి నెత్తిపై విలువగలటోపీలను స్త్రీలు ధరింతురు. అవి గుండ్రముల టోపీలను బోలియుండును. స్త్రీలు దేవాలయముల కేగి ప్రార్థనకై వెళ్లునప్పుడు తప్ప యితర సమయములందు తమ తలపై యెట్టిటోపీలను పెట్టుకొనరు కొందరు స్త్రీలు ప్రార్థన చేయునప్పుడొక విధమైన వస్త్రమును తలపైవేసి కొందురు

స్త్రీలు తమ శిరోజములను బాగుగా బెంచి జడలల్లుట మొదలైనవి చేయుటయందు మిక్కిలి శ్రద్ధవహించి యీ పనికై తమ కాలమును యెక్కువగా వినియోగ పరచెదరు. వారు తమ జడలపై అందమయిన పుష్పములను పుష్పములవంటి కెండి బంగారు నగలను ధరించుట కొరకై కలిగియుందురు. వారు తమ కొప్పులలోగాని జడలపైగాని చక్కనివివిధనగల మిక్కిలి ముతను శృంగారించుకొనెదరు. మన దేశపు స్త్రీలవలె యనేకను పెక్కువిధములైన యాభరణములు వారి శరీరములపై మెరయుచుండవు. పురుషులకువలెనే స్త్రీలకును దేశభక్తి విపరీతముగా యుండును ఆ దేశీయులకు తమ మాతృభూమిపై ప్రేమ యుగ్గుపాలతోనే పుట్టియుండును. స్త్రీలే సాధారణముగా వర్తకవ్యాపార కార్యముల నిర్వహింపుచుందురు, అంగడులలో కూర్చొని స్త్రీలే వస్తువులను విక్రయింపుచుందురు.

చైనాదేశపు స్త్రీలవలెనే జపాను నారీమణులుసైతము తమ శిశువులకై తమవీపుపై నొక జోలెను కట్టుకొందురు ఈ యుపాయమువలన వారి రెండుచేతులు పనిచేయుటకై ధారాళముగా స్వాధీనముండుటయే గాక శిశువులు సహితము ఆ జోలెలో సుఖముగా నిద్రించుచుందురు, బాగుగా నడుచుటకు శక్తిగల బాలికలు సైతము తమకంటె మిగుల చిన్నవయసునందున్న శిశువులను యీవిధముననే తమ వీపులపై కట్టుకొనియెదరు

ఆటపాటలు

వాటకాలములందును వివాహాది శుభకార్యములందును కొందరు స్త్రీలు నాట్యమాడుచు పాటలుపాడుచుందురు తంబుర మీటెదరు నగారావాయించెదరు నగారామ్రోగించు స్త్రీలు సన్నని ధ్వనితో మాటిమాటికి అరచుచుందురు నాట్యమాడువారు యొకే విధములగు యుడుపులను ధరించి కాగితపు విసనకర్రలను చేతబట్టుకొని నాట్యమాడెదరు వీరినాట్యము యొకానొక శిక్షావిధానమువలె గోచరించుచుండును సైగలపై యందరును యొకేసారి ఒక్కటేయకార్యములనే చేయుచుందురు, యీ నాట్యమును వీక్షింపను ప్రేక్షకులు కూర్చొని యుండు స్థలమునకు సమీపముననొక స్త్రీ యద్భుతమగు దుస్తులుధరించి తలపై తాబేటి యెముకతో చేయబడిన పొడుగు అంగుళముల పొడవుగల ముల్లు (పిన్ను) లను వంకరగా ధరించి కదలక మెదలక నిలుచుకొని యుండును. కొంతసేపైనపిమ్మట యీ మెండే ప్రేక్షకులకందరికి తేయాకు పానీయమును త్రాగించును. మధుర పదార్థము లందిచ్చుటకును విరుచెచ్చియిచ్చుటకును యీ మెకు సహాయముగా విద్దరు బాలికలు నియమింపబడి యుందురు యీ బాలికలుసైతమిట్టి విచిత్రమగు వేషములనే ధరించియుందురు వివాహాది శుభకార్యములందు యొకానొక వేశ్యను పిలిపించి దానిచే మత్తుపదార్థముల త్రాగింపచేసి వినోదించు పురాతనాచారమింకను జపానీయులలో గణనీయముగా నున్నది జపానీయులు మిక్కిలిగా తేనీరు త్రాగుచుందురు. వారెన్నడును మిక్కిలి చల్లనినీటిని గాని వేడిగాలేని యితర పానీయములనుగాని త్రాగరు. వారికి దాహమగునప్పుడు సాధారణముగా క్షీరము చక్కెర జేర్చనట్టి చప్పని తేనీటినిమాత్రము త్రాగెదరు.

(కొ, రా)

సమకాలికాభిప్రాయములు

సంస్థాన ప్రజలు జన్మ స్వాతంత్ర్యములు

సంస్థాన ప్రజల తరఫున, డా॥ బ॥ మోచర్ల రామచంద్రరావు పంతులుగారు పంపిన విజ్ఞాపనము భావి రాజ్యాంగ విధానమునందు వారి జన్మస్వాతంత్ర్యములను కాపాడ వలసిన యావశ్యకమును తెలుపచున్నది. ప్రస్తుత సమయమున ప్రజలజన్మ స్వాతంత్ర్యములకు రక్షణ లేకున్నది. ఫెడరల్ విధానమునందు సంస్థానాధీశులకు సర్వాధికారముల నిచ్చిన చాలదు. సంస్థాన ప్రజల హక్కులను కాపాడుట కేర్పాటుల జేయవలయును. రామచంద్రరావు పంతులుగారు పదునొకండు హక్కులనుపేర్కొనిరి. ఇట్టి హక్కులను ముందుగ స్థిరపరచి, విస్మృత సంస్థాన ప్రజలకు పరిపాలనము నందు బాధ్యత నొసగుచో ఫెడరల్ ఏర్పాటుల వలన ప్రయోజన ముండును. (ఆంధ్ర పత్రిక)

* * *

సంస్థానములయందలి ప్రజలు

ఇంతవరకు నొడంబడిక యంశములనుచూచిన భవిష్యత్ సమాఖ్యమునకు బ్రిటిషుయిండియావారు ప్రతినిధుల నెన్నికొని పంపవలయుననియు సంస్థానములవారు తమ ప్రతినిధులను నియమించి (నామినేషన్ పద్ధతి) పంపుదురనియు తెలియగలదు. ఇట్టి యేర్పాటు ప్రజాస్వామ్య విధానమునకు దూరముండుటయే కాక యధిక సంఖ్యాకులగు సంస్థానప్రజల కావంతయు నధికారము నొసగకున్నది! అట్టియెడల నా ప్రజలకు భంగము పాటు వాటిల్లకుండ నుండుటకు సంస్థానపౌరుల యప్రతిహతములగు హక్కుల నంగీకరించి ప్రకటన చేయుట భావ్యమని యూహించుచున్నారు, పౌర స్వత్వ నిర్ణయము జరిగినచో ప్రజల కిబ్బందికలుగుట కవకాశములు చాల తక్కువయగును. అట్టినిర్ణయము లేకుండుటచేత నప్పుడప్పుడనేక విచిత్రోదంతములు సంస్థానములనుండి వెలువడి వార్తాపత్రికల ముఖమున ప్రచురణయందున్నవి. నిజానిజము లాయావిషయముల నెట్లున్నను ప్రజల హక్కులనుగూర్చి పాలకులకును పాలితులకును నొక్క రీతి యభిప్రాయములు లేవనిమాత్రము దానివలన తేలుపడగలదు. భవిష్యద్రాజ్యాంగ విధానము గొన్ని పౌరజన మహాస్వత్వములతో, నలరారుచుండు బ్రిటిషు ఇండియా ప్రజలతో కలిసిమెలిసియుండు నీ సంస్థానప్రజలు తమ స్వత్వములను నిర్ధరింపవలయునని కోరుటయం దాశ్చర్యముండ నేరదు. కావున నీ సంస్థానప్రజల హక్కులను నిర్ధారణ చేయుట తప్పని విధియని సూచింపవలయును, మన సంస్థానాధీశులుగూడ నుదారభావ పూరితులయి నూతన పరిణామములయెడ సోదరభావము నంచియున్నవారే గాని ప్రాతపద్ధతులనుబట్టి పెనగులాడువారు కారు. అందుకొందరు సంస్థానాధీశులు ముందంజవేసి తమతమ రాజ్యముల ప్రతిష్ఠించిన ప్రజాసంస్థల వలన నచటి ప్రజలకు బ్రిటిషు ఇండియా పౌరులకన్న నెక్కువ సుఖముల నొసగుచుండుటయు పరిచిత విషయమే. అట్టి సానుభూతి యుతులగు నీ సంస్థానాధీశ్వరులు తమ ప్రజల యనివార్యములగు హక్కుల నొసగుటకు సెనుకదీయుదురను భయము మాకావంతయు లేదు. కాని యీ విషయమును రౌండుటేబిల్ సమావేశమునందు ప్రవేశపెట్టి యిప్పటికే పెచ్చుపెరిగియున్న విషమ ప్రశ్నలను మరికొంచెము పెంచుట సమంజసమా యని సందేహింపవలసి వచ్చుచున్నది.

(సమదర్శిని)






మావద్ద అనేక రకముల హార్మోనియములు గ్రామఫోనులు ప్లేట్లు అన్నిభాషల రికార్డులు వీటి సామానులు మొదలయినవి సరియైన ధరలకు విక్రయింపబడును. మరియు వీటిని రిపేరింగు నమ్మకముగాను చాయిదా ప్రకారముగాను సరియైన వెలకు చేసి యివ్వబడును. పెద్ద హార్మోనియము గేడు విక్రయమునకు దొరకును. [illegible] రూపాయి

Kali Das B Prohit

కాళిదాసు బ ప్రోహితు సన్సు డు గ్రామఫోను కంపెనీ లిమిటెడు


పోస్ట్ సిరిటు నిజాంరాష్ట్ర కృషి పారిశ్రామిక ప్రదర్శన దగ్గర హైద్రాబాదు దక్కన్



ధనము [illegible] ప్రతిస్థలమై వెచ్చించవలసియున్నది

ఓటో సుగంధరాజ్ [illegible] ఒక సువాసన [illegible] పరిమళించుటలో [illegible] హృదయమును [illegible] ఖరీదు రు 0_7_0 12 బుడ్లు ఒకేసారి కొనువారికి 3 సాగసైన [illegible] 2 పాకెట్టు గడియారములు ఒక [illegible] 10 సంవత్సరములకు గ్యారంటీపత్రము పంపబడును. ఈ గడియారములు మాత్రమే కాక 2 మేలైన ఫౌంటెన్ పెన్నులు ఒక మేలైన [illegible] జత [illegible] వెండి [illegible] బహుమానముల కొలతను పంపవలెను. ప్యాకింగు పోస్టేజిఖర్చులు ప్రత్యేకము. [illegible]

సిద్ధార్థ (?) అండు కో, పోస్టుబాక్సు నెం 679, బొబాబజారు (సెక్షన్) నం 100 కలకత్తా



అపూర్వతరుణము

ఓటో సుగంధరాజ్

ఇది మేలైన అత్తరు. దీని సువాసన ఒక వారము వరకుండును. ఒక సీసా వెల ౧౨ అణాలు. ప్యాకింగ్ పోస్టేజి ఖర్చులు ప్రత్యేకము. దీని మూడు సీసాలొకేసారి కొనువారికి దిగువ బహుమానము లొసగబడును.

౧ సుందరమైన టేబిలు గడియారము ౧ సుందరమైన జేబు గడియారము ౧ జర్మన్ సిల్వర్ చైను [illegible] సంవత్సరముల గ్యారంటీ ౧ ఫౌంటెన్ పెన్.

Indian National Co

Depot G, Hatkhola

Calcutta

గ్రంథవిమర్శనము

వెట్టిచాకిరి — నిజాం రాష్ట్రాంధ్ర జన సంఘముచే ప్రకటితము ౧౬ పుటలు (రాయలు ౬౪) వెల ఒక అణా

ఈ లఘుపుస్తకములో వెట్టిచాకిరి సంబంధమగు ఫర్మానా పూర్తిగా తర్జుమాచేసి ముద్రించియున్నారు. ఇతర విషయములు — వెట్టిచాకిరి — దాని నష్టములు మున్నగునవి బాగుగా నిరూపించియున్నారు. వెల చాల స్వల్ప మగుటచే ప్రతి విద్యావంతుడును కొని తమ గ్రామ జనులకు బోధించుట తన విధిగా భావించవలెను.

నిజాము రాష్ట్రమందు చాలకాలము నుండి ఇప్పటికిని వెట్టిచాకిరి చేయించుకొను అలవాటు పటేలు పట్వారి దేశముఖు దొరతనమువారి యుద్యోగులలో విశేషముగ నున్నది. దయాళువులును మహా ఘనతవహించిన శ్రీ నిజాము ప్రభువరేణ్యులు వెట్టిచాకిరిని అంతమొందించుటకై ౨౪ అర్దిబెహస్తు ౧౩౩౯ ఫసలీ తేదిన కఠిన శాసనము విధించియుండిరి. కాని దొరతనమువారి యుద్యోగుల శ్రద్ధ లేమిచే నోరులేని బీద జనులకు చాకిరిచేయుట మాత్రము తప్పినది కాదు. మాయాతులగు బల్యతుదార్లు వెట్టిచేయుట తమ విధులలో నొకటియని తలంచుటలో మార్పు చెందలేదు. ఈ లోపము తీర్చుట దొరతనమువారిపై ఆధారపడినదికాదు. వారే గ్రామనివాసులే దీనికి బాధ్యులై యున్నారు.

ఈ చిన్న పుస్తకమును చదివినవారలు ఇందు వ్రాయబడిన యంశములను బల్యతుదార్లకు నచ్చజెప్పి గాని వెట్టిచాకిరి తప్పదు. విద్యావంతులు స్వార్థపరత్వమును వదలి తమ గ్రామ నివాసుల మేలు తమ మేలనియే తలంచి వారి యభివృద్ధికి పాటుపడెదరని మేము విశ్వసించుచున్నాము.

—

అమృతాంజనము క్యాలెండరులు — ప్రకాశకులు

అమృతాంజనము డిపో, మదరాసు మూడు క్యాలెండరుల వెల ౧ అణా పోలు చార్జి ప్రత్యేకము

అమృతాంజనము డిపోవారి ౧౯౩౧ సంవత్సరపు క్యాలెండరులు చాల అందముగ నున్నవి. మహాత్మాజీ సుందరి [రెండు రకములు] త్రివర్ణ చిత్రములతో విరాజిలుచున్నవి. ప్రతి గృహమునం దుంచదగినవి.

దాసబోధ

చిత్రపటాలంకృతము 831 పుటలు

శ్రీ శివాజి చక్రవర్తిగారికి ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము. శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్ముని దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వసాధ్యాంశములు కలవు. లోకమాన్య తిలక్, గాంధి, [illegible] మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. [illegible] కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

నిజాంప్రభువు
జన్మదినోత్సవసంచిక

విషయసూచిక

చిత్రపటములు

౧ విహారదంపతులు ౨ నిజాంప్రభువు ౩ నిజాంరాష్ట్ర భూపటము

ప్రతిఆంధ్రుడు తప్పక చదువవలసిన విషయములిందు గలవు వెల ౦-౪-౦ లు మాత్రమే ౫ అణాలు టప్పాచీట్లు బంపిన బుక్కుపోస్టుగా పంపబడును

గోలకొండపత్రిక, తూప్రబజారు, హైదరాబాదు దక్కన్

Printed and Published by G Ramakrisna Reddy at Golakonda Power Press, Hyderabad.